# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 22 జులై, 2024 | పేజీలు : 06


## మండలంలో విస్తారంగా వర్షాలు



**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** గోవిందరావుపేట మండలంలో గత రెండు రోజుల నుండి విస్తారంగా వర్షాలు పడడం వలన చెరువులు, కుంటలు, వాగులు నిండుకుండలాగా నిండుతున్నాయి. మండలంలో ఆదివారం నాటికి ఎలాంటి ఆస్థి నష్టం,ప్రాణ నష్టం జరగలేదని వరదలపై గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని ఎప్పటికప్పుడు ముంపు గ్రామాలను సందర్శిస్తూ వరదలను పర్యవేక్షిస్తున్నామని అధికారులు అన్నారు. మండలంలో ముఖ్యమైన లక్నవరం చెరువు, గుండ్ల వాగు ప్రాజెక్టులోకి వరదలు విస్తారంగా రావడం వలన చెరువులు నిండుకుండలాగా మారుతున్నాయి. ఆదివారం నాటికి లక్నవరం చెరువులోకి 21 ఫీట్లు రాగా గుండ్ల ప్రాజెక్టుకు 22.50 ఫీట్లు నీళ్లు చేరుకున్నాయని ఇంకా ఒకటి రెండు రోజులు ఇలాగే కురిస్తే చెరువులు అలుగుపట్టే అవకాశం ఉందని చుట్టు ప్రక్కల ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# వాగుల్లోకి భారీగా వరదనీరు



## స్తంభించిన రవాణా.. రహదారులు బ్లాక్

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** భారీ వర్షపాతం ప్రస్తుత వాతావరణం దృష్ట్యా ఏటూరు నాగారం సబ్ డివిజన్ పరిధిలో దిగువ స్థాయి వంతెనలపై నీటి కారణంగా రోడ్డు కోతకు గురవుతుంది. జంపన్న వాగు కారణంగా. కొండాయి మల్యాల చల్పాక ఎలిసెట్టి పల్లి రోడ్డు పోలీస్ అధికారులు అడ్డగించారు. సప్త వాగు నీటి కారణంగా రోహిరు అల్లవారి ఘనపురం, కన్నయ్య గూడెం మండలంలో ఐలాపూర్ రోడ్డు బ్లాక్ చేశారు. పేరూరు మండలంలో 123 జాతీయ రహదారి గ్రామం మధ్య తక్కువ స్థాయి వంతెన రేగి మాకు వాగు. చంద్రుపట్ల ఎక్స్ రోడ్డు నుండి పేరూరు మధ్య అంతర్గత రహదారి లో లెవెల్ వంతెన మర్రివాగు అడ్డగించారు. వెంకటాపూర్ మండలంలోని కలిపాక గ్రామం పెంకవాగు పూర్తిగా తెగిపోయింది. వెంకటాపురం నుండి మల్లాపురం మధ్య కంకాల వాగుతో అంతర్గత రహదారి బ్లాక్ చేయడం జరిగింది. వాజేడు ఏడిజెర్లపల్లి బొమ్మనపల్లి రహదారి మధ్య అంతర్గత రహదారి లోలీలు వంతెన బొమ్మనపల్లి వాగు ఇప్పగూడెం ఎక్స్ రోడ్ నుండి వాజేడు వరకు ఇంటర్నల్ రోడ్డు లో లేవు వంతెన కొంగల వాగు బొమ్మనపల్లి వాగు హోసూర్ నుండి బొమ్మనపల్లి గ్రామం వరకు అంతర్గతలో లెవెల్ వంతెన లనూ ఏటూరు నాగారం ఎస్పీ శివం ఉపాధ్యాయ ముందస్తు చర్యల్లో భాగంగా రోడ్లను బ్లాక్ చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలకు పలు సూచనలు చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మంగపేట మండలంలోని నరసింహసాగర్ గ్రామపంచాయతీ శనగకుంట పరిధిలోని కుండలి గొర్రె ఉప్పొంగి ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో శనిగ కుంట గ్రామానికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఆ గ్రామంలో 144 ఇల్లు ఉండగా జ్వరాలతో 20 కుటుంబాల వరకు బాధపడుతున్నారు. రాజుపేట ముసలమ్మ వాగు ఉధృతికి భూమి కోతకు గురి అవుతుంది. బోగత జలపాతం ఉధృతంగా ప్రమాదకరంగా ప్రవహిస్తుంది. వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా ఆయా మండలాల పరిధిలో కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగల రాళ్లవాగు బ్రిడ్జి తెగిపోయినందున ఘనపూర్ వెళ్లేవారు అబ్బాపూర్ లేదా వెంకటాపురం మీదుగా వెళ్ళవలసి ఉంటుంది. బొగ్గుల వాగు మీదుగా జగ్గన్నగూడెం వెళ్లేవారు సర్వాపూర్ నుండి హై లెవెల్ బ్రిడ్జి గుండా అంకన్నగూడెం ద్వారా జగ్గన్నగూడెం వెళ్లాలి. దేవగిరిపట్నం నుండి అన్నంపల్లి మధ్యలో రోడ్ మీద కూడా లో లెవెల్ కాజువే పైన వాటర్ ప్రవాహం ఉన్నందున అట్టి కాజువే ను ఎవరు దాటుటకు ప్రయత్నం చేయవద్దు. అలాగే ఊర్ల లో ఉన్న చిన్న చిన్న కాజువే ల పైన కూడా అకస్మాత్తుగా వరద పెరిగే అవకాశం ఉన్నందున దయ చేసి ఎవరు కూడా నీటి ప్రవాహం అంచనా వేయకుండా దాటడానికి ప్రయత్నం చేయకూడదు.

## గుడిసె వాసులకు మౌలిక వసతులేవి?


**సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్**



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి పట్టణ కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 280 లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుడిసె వాసులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుడిసె వాసులను సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంలో వుంటున్న సుమారు 500 మంది గుడిసెలు వాసులను కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ, గుడిసెలు వేసుకొని నివాసముంటున్న గుడిసె వాసులకు కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వసతులు కల్పించి మౌలిక వసతులను కల్పించాలని కోరారు. వర్షంలో జాగ్రత్తగా వుండాలని, పాములు తేళ్లు ఎక్కువగా ఉంటాయని జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రభుత్వంగుడిసె వాసులకు న్యాయం చేయాలని పట్టాలు ఇవ్వాలని అన్నారు. అధికారులు ఇంటి నెంబర్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మంచినీళ్ల సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం మంచినీళ్ల సౌకర్యం ఏర్పాటు చేయాలని తెలిపారు. కరెంటు లేక చీకట్లోనే నివసిస్తున్న పేద ప్రజలను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. గుడిసె వాసుల సమస్యలను కూడా తీర్చాలని అన్నారు. లేదంటే సమస్యల పైన భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రవీణ్ హెచ్చరించారు.

## వరద ప్రవాహంపై ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి**



లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆదివారం భారీ వర్షంలో జిల్లా కలెక్టర్ భూపాలపల్లి, గణపురం మండలాలలో పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు. భూపాలపల్లి మండలం మోరంచపల్లి వద్ద మోరంచ వాగు ఉధృతిని పరిశీలించి, ఘనపురం మండలంలోని ఘనప సముద్రం నీటి మట్టం, మత్తడి, చెరువు కట్టను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకి రావొద్దని సూచించారు. పశువులను మేతకు బయట వదలకూడదని తెలిపారు. వరద ఉధృతి ఉన్నందున జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు.

## ముందస్తుగా గర్భిణీల తరలింపు



**ప్రజాపక్షం/వాజేడుః** ములుగు జిల్లా వాజేడు మండలంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తూ పలు చోట్ల రహదారులు ముంచెత్తడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆగష్టు 15 వరకు డెలివరీ డేట్ ఉన్న గర్భిణీలను అధికారులు వాజేడు వైద్యశాలకు తరలించారు. గోదావరి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో రాకపోకలకు మరింత అంతరాయం కలిగే అవకాశం ఉండడంతో వాజేడు మండల వ్యాప్తంగా పేరూరు గ్రామం నుండి ఐదుగురు, పెద్ద గొల్లగూడెం నుండి ఒకరు, ఇప్పగూడెం గ్రామం నుండి ఒక గర్భిణీ మహిళలను తహసీల్దారు శ్రీనివాస్ తన స్వంత వాహనంలో వైద్యశాలకు తరలించారు.

# సర్వత్రా మిన్నంటిన బోనాల జాతర







**ప్రజాపక్షం/పాపన్నపేట:**కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా వెలసిన ఏడుపాయల వన దుర్గమ్మ క్షేత్రం ఆషాడ మాసం మూడవ ఆదివారం సందర్భంగా ఏడుపాయల క్షేత్రమంతా జనంతో నిండిపోయింది.ఆషాడమాసం పురస్కరించుకొని ఏడుపాయల వన దుర్గమ్మను వివిధ రకాల పండ్లతో పలాంబరి దేవి అవతారంలో అమ్మవారిని అలంకరించి పూజారులు దర్శన భాగ్యం కల్పించారు. పరమ పావని, జగ జననిగా జనం కోసం వెలిసిన వన దుర్గమ్మను భక్తులు దర్శించుకుని వివిధ మొక్కులు చెల్లించుకున్నారు. వేకువ జామునే పూజారులు పార్థీవ శర్మ, రాజశేఖర్ శర్మ, రామ్ శర్మలు అమ్మవారిని ప్రత్యేకంగా వివిధ రకాల పండ్లతో పలాంబరి మాతగా అలంకరించారు. పచ్చని అడవుల్లో కొండ కోనల్లో మంజీరా నది తీరాన స్వయంభుగా వెలసిన వనదుర్గమాతను తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, రాష్ట్రాల నుండి భక్తులు విచ్చేసి బోనాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. పోతరాజుల విన్యాసాలతో క్షేత్రమంతా భక్తులతో నిండిపోయింది. గల గల పారే మంజీరా నదిలో పుణ్య స్నా నలు ఆచరించి ఓడి బియ్యం, తలనీలాలు, సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ చైర్మన్ బాలా గౌడ్, పాలక మండలి సభ్యులు చక్రపాణి, ఉప్పరి వెంకటేశం, మనోహర్, ఆలయ సిబ్బంది లక్ష్మీనారాయణ, మధుసూదన్ రెడ్డి, బ్రహ్మం, యాదగిరి, ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆలయ పరిసరాల్లోని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**ప్రజాపక్షం/సంగెం:** గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని మామునూరు టీజీఎస్పీ 4వ పోలీసు బెటాలియన్ పరిధిలో ఉన్న ముత్యాలమ్మ దేవాలయంలో జరుగుతున్న బోనాల పండుగకు ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరు కాగా ఆలయ ప్రధాన అర్చకుడు పూర్ణకుంభంతో స్వాగతంపలికిదేవాలయంలో ప్రత్యేక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ ఈదుల అరుణ విక్టర్ 44వ డివిజన్ కార్పోరేటర్ జలగం అనిత రంజీత్‌రావు, మండలాధ్యక్షుడు జన్ను గణేష్, వర్ధన్నపేట నియోజకవర్గ యువజన కోఆర్డినేటర్ పోలెపాక అశోక్, మన్నె బాబురావు, వర్ధన్నపేట మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్‌గౌడ్, మైనార్టీ నాయకుడు మహ్మద్ చోటువలీ, ఐనవోలు కంటెస్టెడ్ జడ్పీటీసీ పోలపల్లి బుచ్చిరెడ్డి, కొమురెల్లి యాదవ్, చెవ్వా శివరామకృష్ణ, సుధాకర్‌రావు, శివకుమార్, మన్నె హరీష్, విక్రమ్‌తో పాటుకమిటీసభ్యులు,భక్తులుతదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రేగోడ్ :**మండల కేంద్రంలో పెద్దమ్మ పాచమ్మ దేవికి ఘనంగా బోనాలు నిర్వహించారు. ఆదివారం ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోతురాజు విన్యాసాలతో నిర్వహించారు పెద్దమ్మభూమి పూజ చేసి స్థలంలోనే బొనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో దీకొండ మైసమ్మ బోనాలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆషాడ మాసం ఉత్సవాల్లో భాగంగా ప్రతి యేట బోనాలు తీయుట ఆనవాయితీగా వస్తుంది. ఈనెల 19నుండి 21 వరకు మూడు రోజుల పాటు బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. 19న దీపారాధన, అమ్మవారికి అభిషేకం, గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు. 20న శనివారం గణపతి హోమం, మహాపూర్ణహుతి, మహా నివేదన తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఆనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. చివరిరోజు ఆదివారం రోజు దీకొండ మైసమ్మ మూల విరాట్‌కు అభిషేకం చేశారు. ప్రత్యేకంగా అలంకరించారు. ఆనంతరం 9 గంటలకు రంగు, రంగలతో ముగ్గులు వేసి పట్నాలు వేశారు, మైసమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల నుండి భక్తులు డప్పు చప్పుళ్లతో ఊరేగించారు. పొతరాజుల విన్యాసం, శివసత్తుల నృత్యాలు, యువకుల నృత్యాలతో బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. బైండ్ల సాయిలు బృందంచే ఒగ్గు కథ నిర్వహించారు. ఆనంతరం గావు



పట్టుడు కార్యక్రమం నిర్వహించారు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ఓడిబియ్యం సమర్పించారు. బోనాల ఉత్సవాల్లో భక్తులు పెద్దఎత్తున పాలుపంచుకున్నారు. కాంగ్రెస్ నాయకులు పూజల హరికృష్ణ, తాడురి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ తాడూరి సాయిఈశ్వర్, మాజీ కౌన్సిలర్ పాల చంద్రశేఖర్‌లు అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

ఈకార్యక్రమంలో దీకొండ మైసమ్మ ఆలయ నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరామ్, పాశికంటి శ్రీనివాస్, గుండ్ల జనార్ధన్, సతీష్, కిషన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/దామెర:** దామెర మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ ఫంక్షన్ హాలులో ఆదివారం దామెరలోని ప్రభుత్వ పాఠశాలలో 2001/2002 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్న రోజుల్లో జరిగిన తీపి గుర్తులను నెమరువేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగడం చాలా సంతోషకరమన్నారు. ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆగయ్య, రమేశ్, జనార్దన్, ఎల్లయ్య, కమలాకర్, గోపాల్‌రెడ్డి, సాంబయ్య, శ్రీనివాస్, కంటయ్య, కొమురయ్య, జలందర్‌రెడ్డి, విద్యార్థులు సోనబోయిన రాజు, ఆలేటి ప్రవీణ్, మురళి, రాజు, సుమన్, సహోదర్, సంధ్యారాణి, స్రవంతి, శ్వేత, రాజు, కిరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసికి పరామర్శ

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తాఫాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపిటిసి తాళ్ల నారాయణ నాలుగు రోజుల క్రితం తాటిచెట్టు పైనుండి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. కాగా హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఆదివారం కాంగ్రెస్ నేతలు పరామార్శించారు. మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ గాయపడ్డ నారాయణతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని చెప్పాడు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు గజ్జెల రమేష్, నేతుల మోహన్ జక్కుల అనిల్, నేతుల కుమార్, దాసరి లక్ష్మి పతి, విష్టు తదితరులు ఉన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/హన్మకొండటౌన్ :** వర్షకాలంలో విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్‌కో డీఈ సాంబరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తడిసిన కరంటు స్తంభాలను ముట్టుకోవద్దని, తడిసిన చేతులతో స్టార్టర్లు, మోటార్లు ముట్టుకోవద్దన్నారు. విద్యుత్ లైన్‌కు తగులుతున్న చెట్లను మట్టుకోవద్దన్నారు. కరంటుకు సంబంధించిన వస్తువులను తడి చేతులతో ముట్టుకోవద్దన్నారు. చిన్న పిల్లలు కరంటు వస్తువులకు దూరంగా ఉండాలన్నారు.

## నాయిని రాజేందర్‌రెడ్డికి అభినందన



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** హనుమకొండ జిల్లా టిఎన్‌జిఒఎస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు వరంగల్ పశ్చిమ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి పుట్టినరోజులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంఎల్ఏను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో నాయిని రాజేందర్‌రెడ్డి ఆయురారోగ్యాలతో వుండాలన్నారు. టిఎస్‌జిఒఎస్ జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, కత్తి రమేష్, లక్ష్మి ప్రసాద్, జిల్లా నేతలు సలీం, చీకటి శ్రీనివాస్, రాజీవ్, రాజేశ్వర్ రెడ్డి, ఉదయ్ భాస్కర్, రామ్‌ప్రసాద్, భరత్, రాజేశ్వర్, రాజీవ్, ప్రవీణ్, రమేష్, అనూప్, ప్రణయ్, పృథ్వీ, సుధాకర్, మోహన్ రావు, హమీద్, వెంకటస్వామి, శ్రీనివాస్, శ్రీధర్, మిస్బా, రఫీ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు







**ప్రజాపక్షం/పాపన్నపేట:** గురు పౌర్ణమి పురస్కరించుకొని సాయిబాబా ఆలయంలో వేడుకలు ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా వెకువ జామున నుండే భక్తులు సాయిబాబా ఆలయం చేరుకొని బాబాకు పాలాభిషేకం తో పాటు గణపతి పూజ, సత్యనారాయణ వ్రతాలు నిర్వహించి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ గౌడ్, బి.కొండ రాములు, పురోహితులు విశ్వనాథ్ శర్మ, నవీన్ శర్మలు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. స్వర్గస్తులైన కాటేపల్లి మల్లయ్య కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు నిటలాక్షప్ప, గజవాడ రాజేశ్వర్, కిషన్ రెడ్డి, భూమగౌడ్, వెంకటేశం, రుక్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంతో పాటు ఉప్పల్ , శనిగరం, మర్రిపల్లి గూడెం గ్రామంలో గురు పౌర్ణమి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా ఆలయాలలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకున్నారు. భక్తులు భక్తి శ్రద్ధలతో పూజించారు. శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. గురు పౌర్ణమి ని పురస్కరించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సమితి సభ్యులు బండారి శ్రీనివాస్, వెల్దండి సదానందం, కాసూరి రవి, కుసుంబ శివాజీ, చంద్రబోయిన దేవేందర్, మురారిశెట్టి రాజు, వేముల మల్లిఖార్జున్, సాదుల రవీందర్, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపెల్లిలోని దత్తసాయి క్షేత్రంలో గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం వర్షంలో సైతం భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి వచ్చి గురుపౌర్ణమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయిబాబా ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఘనంగా ఏర్పాట్లు చేసారు. ఆలయ కమిటీ ఛైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పాలకవర్గం, ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షణలో పూజ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు కోండ్ర కోటేశ్వరచార్యులు, కూన బిక్షపతి, సూర్య ప్రకాశం, గద్ద కొంరెల్లి, మాడిశెట్టి తారాబాయి, మండల సురేందర్, మ్యాకల వెంకన్న, నూటెంకి రాజయ్య, సామల సతీష్, డా.సుధాకర్, మార్పాటి రాంరెడ్డి, భాగ్యలక్ష్మి, కొంగల రాంచంద్రారెడ్డి, మీస రాజు, మ్యాకల మహేందర్, భూపతి సుధాకర్, పొన్నాల మధుసూదన్ రెడ్డి, ఆదరి శ్రీనివాస్, శిక బాబు, గజ్జి వీరయ్య, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, సల్పాల రాజయ్య, కూన దేవరాజు, కూన చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ బైకులు దోహదం



ప్రజాపక్షం/పాలకుర్తి: ఎలక్ట్రిక్ బైకులు పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడుతాయని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మహా మేఘ మోటార్స్ ఆధ్వర్యంలో ఏడీఎంఎస్ ఈ బైక్స్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ షోరూమ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ పట్టణాల నుండి పల్లెల వరకు పెట్రోల్, డిజిల్ వెహికిల్స్‌ను తలదన్నే రీతిలో అన్ని సౌకర్యాలతో ఎలక్ట్రిక్ వెహికిల్స్ దూసుకుపోతున్నాయన్నారు. ఎలక్ట్రిక్ వెహికిల్స్‌ను ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. షోరూం ప్రొప్రైటర్ కొండపల్లి కుమారస్వామి, పవన్, ఏడీఎంఎస్ సీనియర్ మెంబర్ రచ్చ శ్రీనివాసరావు, నాగిరెడ్డి, అన్నమయ్య దామోదర్, పరుశురాములు, అశోక్‌బాబు, బిక్షపతి, తాడెం రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, భాస్కర్, ఆదినారాయణ, కిషన్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకరణలో భద్రకాళీ



ప్రజాపక్షం/భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీవీరభద్రస్వామి ఆలయంలో ఆషాడ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం భద్రకాళి అమ్మవారు శాకాంబరీ అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. గురుపౌర్ణమి నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు ఆధ్వర్యంలో నిత్యాహ్నికం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకాంబరీ దేవిగా అలంకరించారు. పూజ కార్యక్రమంలో అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయరేమి?

ప్రజాపక్షం/మహాదేవపూర్: ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల సత్యనారాయణ డిమాండ్ చేసారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 23 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రకటన చేయాలని అన్నారు.ప్రతీ ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం,25 వేల పెన్షన్, గుర్తింపు, ఆరోగ్య శ్రీ కార్డుతో పాటు డబుల్ బెడ్ రూం ఇళ్లు,ఉచిత బస్సు పాస్‌మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు అయ్యూబొద్దీన్, మండల ప్రధాన కార్యదిదర్శికలికోట దేవేందర్,సీనియర్ నాయకులు ఆన్కారి ప్రభాకర్,ఇర్షాద్ అహ్మద్, జాడి గట్టయ్య, అక్రమొద్దీన్, పోత రమేష్, జనగామ సమ్మయ్య, కేసర్ సింగ్, తుంగల సమ్మయ్య, వెన్నపెల్లి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక క్రమశిక్షణ మార్వాడీల విజయలక్ష్యం



ప్రజాపక్షం/గజ్వేల్: ఆర్థిక క్రమశిక్షణ మార్వాడీల విజయ లక్ష్యమని, గుజరాత్, రాజస్థాన్ నుండి వచ్చి స్థిరపడిన వారిలో దాతృత్వం, సేవాభావంలోనూ ముందుంటున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తో కలిసి శ్రీ గణేష్ నగల సముదాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్తక, వ్యాపారాల్లో మెలకువ తెలిసిన మార్వాడీలు ప్రతి ఒక్కరితో మంచి స్నేహం చేస్తారని, వివిధ సందర్భాలలో సైతం ఆదుకున్న సంఘటనలు ఉన్నట్లు స్పష్టం చేశారు. లాభాపేక్ష లేకుండా మన్నికతో కూడిన నాణ్యమైన ఆభరణాలు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత గోపాల్ బ్రదర్స్ కు దక్కుతుందని, హిందూ సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్న వారు వివిధ పండుగ పర్వదినాలలో సహాయ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మార్వాడీలు చేసే ప్రతి వ్యాపారంలో వినియోగదారుడికి నమ్మకం కుదిరేలా కలిసిపోయే తత్వం ఉంటుందని, తద్వారా వారు చేసే వ్యాపారాల్లో రాణిస్తున్నట్లు అన్నారు. అయితే మార్వాడీలను తెలంగాణ ప్రజలు స్వాగతిస్తుండగా, ఈ ప్రాంత అభివృద్ధికి దశాబ్దాల కాలంగా వారు సహకరిస్తూ పరిశ్రమలు, వ్యాపారాలు విస్తరింపజేసినట్లు పేర్కొన్నారు. అయితే గజ్వేల్ ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతూ కుల, మత, ప్రాంతాల కతీతంగా ఆదరిస్తున్నట్లు వివరించారు. సంస్థ నిర్వాహకులు గోపాల్, సంఘు బాధ్యులు బాబూలాల్, మాణిక్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి, వ్యాసపౌర్ణమి విశిష్టత ఎంతెంతో..



ప్రజాపక్షం/గజ్వేల్ : ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతిని గురు పౌర్ణమి, వ్యాస పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిద్ధాంతి చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ, ఎంతో పవిత్రమైన గురు పౌర్ణమి, వ్యాసపౌర్ణమి విశిష్టతను గుర్తించి ప్రతిఏటా గురుపూజోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వారే గురువు అని స్పష్టం చేశారు. గురువులతో జీవితాంతం అనుబంధం ఏర్పరచుకొని భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువులను పూజించడం ఆనవాయితీగా వస్తుండగా, జీవితానికి మార్గదర్శనం చేస్తూ ముక్తికి మార్గం చూపే వారే గురువు అని చెప్పారు. గురువుల పట్ల భక్తిశ్రద్ధలు, గౌరవం చూపుతూ వినయ విధేయతలతో వారి ఆశీస్సులు, ప్రసన్నం చేసుకోవాలని వివరించారు. ఆలయ కమిటీ సభ్యులు దాచేపల్లి వెంకటకృష్ణ, పొద్దుటూరి నర్సింహారావు, బొమ్మిడాల సత్యనారాయణ, మల్లారెడ్డి, గంగిశెట్టి సుధాకర్, వాసు గుప్త, నూక బిక్షపతి గుప్త, రేణికుంట శ్రీనివాస్, ప్రభాకర్ గుప్త, వెంకట్రాం రెడ్డి, బిక్కుమల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సన్మానం



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ నేతలు సన్మానించారు. ఆదివారం కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనం కోసం జగదేవ్‌పూర్ మండలం మీదుగా వెల్లుతున్న క్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రావన్ కుమార్, తిగుల్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప్పల ప్రవీణ్ కుమార్, నాయకులు లోకేష్, మనోజ్, కరుణాకర్, వెంకట్రామిరెడ్డిలు ఎమ్మెల్సీని శాలువాతో సన్మానించారు.

## చినుకు పడితే చిత్తడే



ప్రజాపక్షం/రేగోడ్: చినుకు పడితే రోడ్ల చిత్తడిగా మారుతున్నా మండలంలోని మర్పల్లి గ్రామంలో చిన్న వర్షానికి రోడ్లన్నీ బుడదమయంగా మారాయని స్థానిక హనుమా మందిర్ వద్ద సిసి రోడ్డుపై నీరు నిలవడంతో బుడదమయంగా మారింది. గ్రామంలోని కాలనీలో కలవటు ని నిర్మించక పోవడంతో అధ్వానంగా మారాయని ప్రజలు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పిచ్చి మొక్కలు తొలగించాలని గ్రమ ప్రజలు కోరుతున్నారు.

## యువకులపై కేసు నమోదు

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :భూపాల పల్లి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో రోడ్డుపై రెండు గ్రూపులుగా ఏర్పడి రోడ్డుపై గొడవ పెట్టుకుంటున్న యువకులను అరెస్టు చేసినట్లు భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు. మొదటి గ్రూపులో పస్తం అంజి (18) సిఆర్ నగర్, గాంధారి శివ (26) సిఆర్ నగర్, కడవంచి రమేష్ (20) సిఆర్ నగర్, రెండవ గ్రూపు కోరండ్ల భరత్ రెడ్డి కృష్ణ కాలనీ, కుంట శివ అలియాస్ మిల్క్ శివ (30) నివాసం సుభాష్ కాలనీ అనువారు గొడవ పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన విషయమై కేసు నమోదు చేసినట్లు భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపినారు. వారిని తాసిల్దార్ ముందు ప్రవేశపెట్టి బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపి ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతంకలిగిస్తే చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## భారీ వర్షాల భయంతో జనాలు




ప్రజాపక్షం/ కమలాపూర్: గత మూడు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాల వల్ల ఆ ఇండ్లలో ఉండే ప్రజలు భయంతో అల్లాడుతున్నారు. డ్రైనేజీలు సరిగా లేక ఆయా గ్రామాలలో ఇళ్ళలోకి నీరు చేరడం వల్ల ఆ ఇళ్ళల్లో నివసిస్తున్న ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతోందనని జంకుతున్నారు. మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో పద్మశాలి కాలనీలోని కొన్ని ఇండ్లు పూర్తిగా నీటితో నిండిపోవడంతో అందులో నివసిస్తున్న వారిని మండల ఎంపిడివో బాబు, సిఐ హరికృష్ణ, అధికార బృందం అప్రమత్తమై నివసిస్తున్న వారిని పునరవాసానికి పంపించారు. ఇలాగే వర్షం కురిస్తే కొన్ని ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉందని గ్రామస్థులు అంటున్నారు. జెసిపి సహాయంతో నీటిని మళ్ళించే ప్రయత్నం అధికారులు చేశారు. అదే విధంగా కమలాపూర్ తో పాటు పలు గ్రామాలలో సమస్యలు ఉన్న చోట అధికారులు వెళ్ళి గ్రామస్థులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా వరి, పత్తి, మొక్కజొన్న పంట పొలాలలో అధికంగా నీరు చేరడంతో పంట నష్టపోయారు. ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉందని, సమస్యల నుంచి బయటపడేందుకు మార్గాలు అన్వేషించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మేమున్నామన్న లీడర్లు ఇప్పుడు ఎక్కడ?

ప్రజాపక్షం/గోవిందరావుపేట: ఎన్నికల టైం వచ్చేటప్పటికి ప్రతి ఒక్క లీడర్ మన ఊరికి మన గల్లీకి ఇది చేపిస్తాం, అది చేపిస్తామని అభయాలు ఇచ్చిన లీడర్లు ఈ రోజు వర్షాలు పడుతుంటే ముంపు ప్రాంతంలో సరిగ్గా రోడ్లు లేకుండా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇబ్బందులు తెలుసుకోవడానికి రాకుండా ఉన్న లీడర్లు ఎక్కడ? గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలోని ప్రజలు రోడ్లు సరిగ్గా లేకుండా వర్షాకాలం వచ్చినప్పుడల్లా కాలి నడకన నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితులు గత ఎన్నో ఏండ్ల నుండి ఉంటున్న ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న రోడ్లు మాత్రం అదే పరిస్థితిలో అధ్వాన్నంగా ఉన్నాయి. అభ్యుదయకాలనీ, ఎస్సి, రాజీవ్ కాలనీ, 9వ వార్డు ఇలా లెక్కేసుకుంటుపోతే ఎన్నో సందులు మురికివాడలో ఉండి నడవడానికి కూడా ఇబ్బందులు ఆయా కాలనీ వాసులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఎన్నికల టైంలో వాడే వాళ్ళకు తిరిగి ఇంటింటికి తిరిగి మా ప్రభుత్వం వచ్చాక ఇది చేస్తాం,అది చేస్తామని హామీలు ఇచ్చి ఇప్పుడు ముఖం చాటేసుకొన వారి మానాన వారి పని వారు చూసుకుంటుపోతుంటే వారేదో చేస్తారు కావచ్చు ప్రభుత్వం మారితే మా బతుకులు మారుతాయి కావచ్చని ఆశగా ఎదురుచూసిన ప్రజలకు నిరాశే ఏర్పడుతుంది. ఇకనైనా అభివృద్ధి ప్రభుత్వాల పథకాల మీద కాకుండా అధికారులు స్పందించి గ్రామాలలో రోడ్లు, డ్రైయినేజీ చక్కబరచాలని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అంటున్నారు.

## శ్రీరామచంద్రస్వామి ఆలయానికి విరాళం

ప్రజాపక్షం/లింగాలఘణపురం: జీడికంటి శ్రీరామచంద్రస్వామి దేవాలయానికి భక్తులు రూ.2లక్షల విరాళం అందజేశారు. ఆదివారం మండలంలోని జీడికల్ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీవీరాచల శ్రీరామ చంద్రస్వామి దేవస్థానానికి భక్తులు అత్తన్ రామాచార్యులు, మంజుల దంపతులు స్వామి వారికి రూ.2లక్షలు విరాళం అందజేయడం జరిగింది.

## సేఫ్టీ మోకులు పంపిణీ హర్షణీయం

ప్రజాపక్షం/పాలకుర్తి: తాటి, ఈత చెట్టు ఎక్కే గీత కార్మికుల కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలు సేఫ్టీ మోకులు పంపిణీ చేయడం హర్షణీయమని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి నలమాస రమేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గౌడ సంఘాల విజ్ఞప్తి మేరకు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచంపై పరీక్షలు నిర్వహించి యాదాద్రిలో చెట్టు ఎక్కి ప్రయోగం చేయించడం జరిగిందన్నారు. సేఫ్టీ మోకుల పంపిణీచేయడంతోపాటు పెండింగ్ ఎక్స్‌గ్రేషియాను మంజూరు ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కమ్మగాని వెంకటేష్, ఉప్పలయ్య, మహేష్, సందీప్, పులి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## చండికాకు పూజలు

ప్రజాపక్షం/పాలకుర్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని శ్రీ చండిక అమ్మవారి దేవాలయంలో పార్వతీదేవి శాకాంబరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆదివారం ఆషాఢ శుద్ధ పౌర్ణమి శాకాంబరీ దేవి చివరి రోజు సందర్భంగా సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, శ్రీసుక్త పూజ విధానంగా విశేష అలంకరణ, సుమారు 3 క్వింటాళ్ల కూరగాయలు, ఆకు కూరలతో అమ్మవారిని శాకాంబరి దేవిగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి లక్ష్మీ ప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు, వరంగల్ భద్రకాళి సేవా సమితిసభ్యులు పాల్గొన్నారు.

## గోడ కూలి మహిళ మృతి

ప్రజాపక్షం/జనగామప్రతినిధి: ఇంటి పక్కన గోడ కూలి మహిళ మృతి చెందిన సంఘటన జనగామ మండలంలోని వడ్లకొండ లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..వడ్లకొండ గ్రామానికి చెందిన గుడె రమ (38) సంపగి సాయిలు అనే కూలీలు గుండె ఫౌల్ ఇంటి పాత గోడ పక్కన కొత్త గోడ నిర్మాణం కోసం పునాది తీస్తుండగా పాత గోడ కూలి గాయాలయ్యాయి. జనగామ జిల్లా హాస్పటల్కు, తర్వాత హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలోనే చనిపోయింది.భర్త మల్లేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## నాసిరెడ్డి సాంబశివరెడ్డికి అభినందనలు

ప్రజాపక్షం/మంగపేట : జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఆయన స్వగ్రామం మంగపేట మండలం అకినేపల్లి మల్లారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సాంబశివరెడ్డి మొక్కలు నాటారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి తన సిబ్బందితో కలిసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన ప్రతి పుట్టినరోజు వేడుకకు తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నట్టు తెలిపారు. ప్రతి పౌరుడు పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి వేడుకలకు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, సాంబశివరెడ్డి పిలుపునిచ్చారు. కాగా వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల కస్తూర్బా మహిళా మండలి వృద్ధ ఆశ్రమంలో సాంబశివరెడ్డి, మిత్ర బృందం అభిమానులు కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాంబశివరెడ్డి జన్మదినం సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు అధికారులు, పాత్రికేయులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా మహిళా మండలి చైర్మన్ కొమరగిరి సామ్రాజ్యం వికాస్, అగ్రి ఫౌండేషన్ ప్రతినిధులు నరేష్, ప్రసాద్, తిరుపతిరావు, ధరణి శేషు, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/మంగపేట : ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంనుండి రాంనగర్ ఏటూరునాగారం కు వేసిన ఆర్‌బి రోడ్డు నాణ్యతగా పోయటం లేదు అని పలు మార్లు హెచ్చరించిన అధికారుల అండదండలతో నాసిరకం రోడ్డు వేసి డబ్బులకు కక్కుర్తి పడి ప్రజాధనం దుర్వినియోగం చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఏంఆర్‌పిఎస్ మండల మాజీ అధ్యక్షుడు గుగ్గిళ్ల సురేష్ మాదిగ అన్నారు. వివరాల్లోకి వెళితే రోడ్డు వేసి నెల రోజులు కాకా ముందే ప్యాచ్ వర్కులు చేస్తున్నారు ఎక్కడ చూసిన రోడ్డు మొత్తం నెర్రలు వచ్చి గుంతలు ఉన్నవి, ఈ చిన్న చితక వర్షాలకే రోడ్డు ఇలా అవుతుంటె పెద్ద వర్షలు పడితే రోడ్డు మొత్తం కొట్టుక పోయే పరిస్థితి ఉన్నది ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు పెట్టి నాణ్యమైన రోడ్డు పోయమంటే నాణ్యత లేకుండా రోడ్డు పోసి లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి ప్రజల సొమ్ము కాజేస్తున్నారు. అట్టి వారి పైన జిల్లా కలెక్టర్ మండల ప్రత్యేక అధికారి ఈ రోడ్డు విషయం లో త్వరగా స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోని దుర్వినియోగం చేసిన రూపాయలు రికవర్ చెయ్యాలని ఎమ్మార్పీఎస్ ఏంఎస్పి మంగపేట మండల కమిటీ డిమాండ్ చేస్తుంది. ఏం ఎస్ పి మండల అధ్యక్షులు ఏంపెల్లి మల్లేష్ మాదిగ, వాల్మీపోగు రాము లంజపెల్లి పెద్ద శ్రీను, లంజపెల్లి రవి, గొనె నగేష్, నైనారపు కేశవులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల ప్రక్రియ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే త్వరగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేస్తూ, ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్ లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి పద్మారావు ఆధ్వర్యంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ బదిలీలైన ఎస్జిటి ఉపాధ్యాయులను సత్వరమే రిలీవ్ చేసి వారి స్థానంలో తాత్కాలిక ఉపాధ్యాయులను,విద్యా వాలంటీర్లను నియమించాలన్నారు. అలాగే లిప్ప ఓవర్ వేకెన్సీ పోస్ట్ ను తదుపరి సీనియార్టీ ఉపాధ్యాయులతోపదోన్నతులు కల్పించాలని, వెబ్‌ఆప్షన్‌లో దొర్లిన పొరపాట్లను సరిచేసి ఆ ఫీల్ చేసుకున్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేసి, పిఆర్సీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు మాట్లాడుతూ 317 బాధిత ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి న్యా యం చేయాలన్నారు.రాబోయే బడ్జెట్లో విద్యకు నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. పిఎస్‌హెచ్‌ఎం పోస్టులను పదివేలకు పెంచి బీఈడీ చేసిన ఎస్జిటిఉపాధ్యాయులకుపదోన్నతు లుకల్పించాలని సూచించారు. పాఠ శాలలో సర్వీస్ పర్సన్‌ను నియమించి పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని, మనఊరు మన బడి పెం డింగ్ బిల్లు విడుదల చేయాలని కో రారు. జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పద్మారా వు, ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ , కవిత, కోశాధికారి రవీందర్ రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ నాగుల్ మీరా,కార్యదర్శులుసుధాకర్, యేస య్య, నగేష్, అశోక్, విశాలాక్షి, షాకిర్ అలీ,ఎంఆర్‌పిరాష్ట్రఅధ్యక్షులు సృజన, గంగాధర్‌రావు, శేషగిరిరావు, సీతల్‌సింగ్,ప్రతాప్, మహేష్, ప్రేమ్ కుమార్, కనకరాజు పాల్గొన్నారు.

## పెరిగిన గోదావరి నీటి ఉధృతి

ప్రజాపక్షం/ఏటూరు నాగారం : గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఇతర రాష్ట్రాలు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి పొంగిపొర్లుతున్నదని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తంగా ఉండేందుకు సూచనలు సలహాలు చేశారు. లోతట్టు గ్రామాలతో పాటు వరద ముప్పు గురైన గ్రామాలలోని గర్భిణీలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉన్న గృహాల వారిని వారి ఇండ్లను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని పోలీస్ యంత్రాంగం ఎస్‌హెచ్‌ఓ లకు ఆదేశించారు.

## గొత్తికోయల కోసం హీరో సంజోష్ సేవలు



ప్రజాపక్షం/ఏటూరు నాగారం : ఏటూరునాగారం మండలం లోని ఒక మారుమూల గ్రామం శంకర్ రాజపల్లి లో జన్మించి పదవ తరగతి వరకు ములుగు వివేకవర్ధిని పాఠశాలలో చదువుకొని పై చదువులన్నీ హైదరాబాద్ లో పూర్తి చేసుకుని తనలో దాగి ఉన్న టాలెంట్ ని నిరూపించుకోవడానికి సినీ ఇండస్ట్రీ వైపు గా వెళ్లి హీరోగా బెవర్స్ మూవీ తో తెరంగ్రేటం చేసి మంచి గుర్తింపు పొంది రిలీజ్ కి సిద్ధంగా ఉన్న సోదర సినిమాహీరో మన లోకల్ టాలెంటెడ్ యాక్టర్ సంజోష్ వరస సినిమాలతో దూసుకుపోతుండగా తను మంచి హీరోనే కాకుండా మంచి సేవా గుణం ఉందని, తను పుట్టిన నేలమ్మ తల్లి ములుగు జిల్లాకు ఏదో విధంగా సహాయం చేయాలనే దృక్పథం తో ఆదివారం ఏటూరు నాగారం మండలం చినబోయినపల్లి గ్రామ పంచాయతీలోని చింతల మోరి అనే గొత్తికోయ గుంపుకు దాదాపు 200మందికి భోజనాలు పెట్టడమే గాక ఒక 30కుటుంబాలకు 5 కేజీల బియ్యం ఒక టార్చ్, రెండు దోమతెరలు, ఒక బెడ్‌షీట్,టవల్, ప్లేటు, గ్లాసు అందించారు.ఇప్పటికే ముగ్గురు ప్రతి భ గల పేద చిన్నారు లనుచదివిస్తూ తన సేవాగుణాన్ని చాటుకుంటున్నారు. ఆ గ్రామ ప్రజలు ఒక వాటర్ ప్యూరిఫైయర్ కావాలని గొత్తికోయలు కోరడంతో వారికి కొద్ది రోజుల్లో పంపిస్తానని మాటిచ్చారు.

## ఘనంగా ఎమ్మెల్యే నాయిని జన్మదిన వేడుకలు




ప్రజాపక్షం/హన్మకొండ : వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం హన్మకొండలో జరిగాయి. బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయిని రాజేందర్‌రెడ్డిని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ ప్రజా సంఘాల వారు, ఉద్యోగ, స్వచ్ఛంద సంస్థల వారు పూల బొకె అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో పిసిసి నాయకులు ఈవి శ్రీనివాసరావు, బత్తిని శ్రీనివాస్,కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జక్కుల రవీందర్, రాంప్రసాద్, విజయశ్రీ రజాలి,మాజీ కార్పొరేటర్ అబూబకర్, నాయకులు ఎంపి ఆనంద్, మీర్జా అజీఉల్లా బేగ్, బంక సంపత్, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. తొలుత నాయిని రాజేందర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని నయీంనగర్‌లో రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం పలు స్వచ్ఛందసేవా కార్యక్రమాలలో నాయిని పాల్గొన్నారు.

**ఆటో డ్రైవర్స్ జేఏసీ నాయకుల శుభాకాంక్షలు**

నాయిని రాజేందర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా హన్మకొండ బాలసముద్రంలో ఆటో డ్రైవర్స్ జేఏసి నాయకులు ఎమ్మెల్యే నాయినికి శుభాకాంక్షలు తెలిపారు. ఆటో యూనియన్ జేఏసి గౌరవ అధ్యక్షులు చిర్ర రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు ఆటో డ్రైవర్స్ నాయకులు నాయినిని కలిశారు.

## ఉన్నత చదువులకు సహాయం



ప్రజాపక్షం / వేలేరు : వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వీరారెడ్డి కుమారుడు మనిర్వేశ్‌రెడ్డి ఎంసెట్‌లో ర్యాంక్ సాధించి కిట్స్ వరంగల్ సివిల్ ఇంజనీరింగ్‌లో సీటు సాధించారు కాని ఆర్థిక స్తోమత లేక చదువుకోలేక పోతున్నాడన్న విషయం తెలుసుకొన్న ఎంపి కడియం కావ్య,ఎంఎల్ఏ కడియం శ్రీహరి ఆదివారం కడియం ఫౌండేషన్‌ద్వారా మనిర్వేశ్‌రెడ్డి ఉన్నత చదువులను ప్రోత్సహిస్తూ చదువుకు అయ్యే ఖర్చుకు ఆర్థికంగా అండగా నిలిచారు. వారు మాట్లాడుతూ మనిర్వేశ్‌రెడ్డి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి సమాజంలో ఆదర్శంగా నిలిచి కన్న తల్లి దండ్రులకు పుట్టిన ఊరికి మంచిపేరు తెచ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు అనంతరం మనిర్వేశ్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఎంపి కడియం కావ్యకు,ఎంఎల్ఏ కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మల్లికుదుర్ల గ్రామమాజీ ఉపసర్పంచ్ గోదల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారపు భిక్షపతికి సన్మానం

ప్రజాపక్షం/కొడకండ్ల: కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన ధర్మారపు భిక్షపతిని పలువురు నాయకులు కలిసి సన్మానించారు. పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవ కమిటీ డైరెక్టర్ డాక్టర్ ఐతరాజు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ భూక్య వీర్యా నాయక్, నాగరాజు, సహా పలువురు భిక్షపతిని సన్మానించారు.వీర్యా నాయక్ మాట్లాడుతూ పనిచేసిన ప్రతి వ్యక్తికి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు.

## చౌడారం స్కూల్‌కు విరాళం

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: ఎమ్మెల్సీగా గెలుపొందిన తరువాత తీన్మార్ మల్లన్న మొదటిసారి జిల్లాకు వచ్చారు. ఉదయం చేర్యాలకు చేరుకొని కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్నారు. ఆ తరువాత జనగామ చేరుకున్నారు. జనగామ మండలంలోని చిటకోడూరు గ్రామ వాగుపై లోలెవల్ బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం చౌడారం చేరుకొని స్కూల్‌లో పిల్లల బల్లపీటల కోసం లక్ష రూపాయలు అందించారు. ఆయన మాట్లాడుతూ విద్యా, వైద్యానికి సంబంధించి ఇబ్బంది వచ్చినా సంప్రదించాలని కోరారు.

## కురుస్తున్న వర్షాలకు.. కూలిన పెంకుటిల్లు



**ప్రజాపక్షం/చిట్యాల:** గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రానికి చెందిన బుర్ర నర్సయ్యకు చెందిన పెంకుటిల్లు వర్ష ప్రభావంతో ఆదివారం తెల్లవారు జామున కూలి పోయింది. కూలిన సమయంలో నర్సయ్య దంపతులు ఇంట్లోనే ఉన్నారని వారికి ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. అకాల వర్షాలతో ఇల్లు కూలిపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఆదుకోవాలని, గతంలో బుర్ర నర్సయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ నుండి చిట్యాల సర్పంచ్ గా గెలుపొంది గ్రామానికి ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని అలాంటి ఉన్నతమైన వ్యక్తికి ఈరోజు నిల్వ నీడ లేకుండా పోయిందని గ్రామానికి చెందిన యువకులు, ప్రజలు స్థానిక నాయకులను, ప్రజా ప్రతినిధులను, అధికారులను కోరారు. ఇల్లు కూలిపోయిన బాధిత కుటుంబం దీన స్థితిలో ప్రభుత్వాన్ని, అధికారులను చేయూతనిచ్చి చేరదీసి ఆదుకోవాలని వారు కోరారు.

## ఘనంగా మాంకాలమ్మకు బోనాలు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గ్రామంలో మున్నూరు కాపు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో మాంకాలమ్మ బోనాలను డప్పు చప్పులతో బైండ్ల వారి నృత్య ప్రదర్శనల మధ్య ఊరేగింపుగా బయలుదేరి మంకాలమ్మకు ధూప దీప నైవేద్యాలతో బోనాలు సమర్పించారు. ఆ అమ్మవారి కృపతో గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తాడెం,శ్రీశైలం, కోశాధికారి తాడెం తిరుపతి, మున్నూరు కాపు సంఘ సభ్యులు నాయిని లక్ష్మణ్, వెంకటేశం,శ్రీనివాస్,మహేష్, రాజు, తాడెం వెంకటేష్, భానుచందర్, బాలరాజు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గ ప్రాజెక్టు పరిశీలన



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయ ఆవరణలో ఉన్న వనదుర్గా ప్రాజెక్టును మెదక్ జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఆదివారం పరిశీలించి పలు సూచనలు చేశారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నీటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యగా అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, పాపన్నపేట ఎస్సై నరేష్, ఏఎస్ఐ సంగమేశ్వర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఊరచెరువుకు పూర్తిస్థాయి నీటిమట్టం



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలో భారీ వర్షాలు నేపథ్యంలో ధర్మరావుపేట ఊర చెరువు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొని మత్తడిపోస్తున్నట్లు ఐబి ఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఐబీ అధికారులతో కలిసి ఈ ఈవెంకటేశ్వర్లు ఊర చెరువును పరిశీలించారు. గత సంవత్సరం భారీ వర్షాల సందర్భంగా సరస్సుకు పలుచోట్ల గండ్లు పడగా ఈ వ్యవసాయ సీజన్‌లోనే సుమారు రెండు కోట్లతో కట్ట కు గండ్లు పోయడంతోపాటు మత్తడికి మరమ్మతులు చేశారు. గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చెరువు పరిస్థితిని అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ ఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్వరితగతిన మరమ్మతులు పూర్తి చేసినప్పటికీ సరస్సు భద్రతకు ఎలాంటి ముప్పు లేదని ప్రస్తుతం సరస్సు ఉధృతంగా మత్తడి పోస్తుంధని తెలిపారు. ఈ వ్యవసాయ సీజన్ లో సరస్సు ఆయకట్టు పూర్తిస్థాయిలో సాగవుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట ఐబిడి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్, ఏఈఈలు మహేందర్, రామారావు తదితరులున్నారు.

# భారీ వర్షాలు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణ రాష్ట్ర అంతటా కురిసే భారీ వర్షాలతో మంగపేట మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని స్థానిక ఎస్ఐ టివిఆర్ సూరి అన్నారు. ప్రస్తుతం వస్తున్న వరదల దృష్టిలో పెట్టుకొని ప్రజల అప్రమత్తంగా ఉండాలని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని తడిచిన కరెంట్ స్తంభాలు ముట్టుకోవడం ఎక్కడం గాని చేయకూడదు చెరువులకు నదులకు చేపలకి వెళ్లడం మానుకోవాలి. సరదాగా ఈతకు వెళ్లడం లాంటి పనులు మానుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావాలి. రోడ్డుపైకి వస్తున్న వరదను దాటే ప్రయత్నం చేయొద్దని పొంగుతున్న వాగులను వరదలను దాటరాదని, పిల్లలకు తగు జాగ్రత్తలు చెప్పి వారిని వరదల వైపు వెళ్ళకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రులు చూసుకోవాలని, ఇబ్బందులున్న వర్షానికి గాలిదుమ్ములతో చెట్లు గాని విద్యుత్ స్తంబాలు గాని రోడ్డు మీద పడినచో పోలీసులను సమాచారం ఇవ్వాలి అని స్థానిక ఎస్ఐ టివిఆర్ సూరి అన్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి వేదికగా వణం రిసార్ట్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** చిన్ననాటి జ్ఞాపకాలు, చిలిపి చేష్టలు, కల్మషం లేని స్నేహం ముప్పై ఏళ్ల ఎడబాటు తరువాత ఒక్కటైంది. పదో తరగతిలో విడిపోయిన బాల్య మిత్రుల అపూర్వ కలయికకు వనం రిసార్ట్ వేదిక అయింది. మెదక్ పట్టణంలోని వెస్లీ స్కూల్, న్యూ హైస్కూల్, బాయ్స్ హై స్కూళ్ళలో 1993/94 పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం మెదక్ జిల్లా తూప్రాన్ సమీపంలోని వనం రిసార్ట్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 30 ఏళ్ల కిందట విడిపోయి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో స్థిరపడిన బాల్య మిత్రులందరూ ఒక చోటకు చేరుకొని చిన్ననాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు చేసుకుని కుటుంబ పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైనవని, ఆనాటి అనుభూతులు మర్చిపోలేనివని పలువురు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్, నరసింహ చారి, వెంకట్ నారాయణ, బిక్షపతి, శేఖర్ గౌడ్, మోహన్, షాయద్, మధు, అశోక్, రమేష్, రాజశేఖర్, శంకర్, మురళి, ప్రదీప్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆర్థికసాయం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** గురుపౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం గూడురు గ్రామంలోని శ్రీగురుపీఠంలో 19 మంది దివ్యాంగులకు శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు ఛైర్మన్ శివకుమార్‌గౌడ్ చేతులమీదుగా ఆర్థికసహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీఒక్కరు సేవ చేసే గుణం కలిగి ఉండాలని, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా మనం నిస్వార్ధంగా సేవ చేసినప్పుడే నిజమైన సేవ అవుతుందని అన్నారు. సనాతన ధర్మం ప్రతీ ఒక్కరు పాటించాలని, అప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. శ్రీగురుపీఠంలో నిర్మించే శ్రీదత్తాత్రెయమహాస్వామి, శ్రీషిరిడిసాయిబాబా దేవాలయంను త్వరలోనే పూర్తి చేసి వచ్చే నవంబర్ నెలలో ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా బగలాముఖి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ దంపతులను శివకుమార్‌గౌడ్ దంపతులు ఘనంగా సత్కరించారు. అనంతరం దత్తాత్రెయస్వామి స్తోత్రమాల బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్, పత్రాల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, లక్ష్మికాంతరావు, రాజ్యం భిక్షపతియాదవ్, గొల్ల యాదయ్య, కొడకంచి రవి, బల్కంపేట భాస్కర్, బేగరి నర్సయ్య తదితరులు ఉన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/రామాయంపేట:** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న బారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పి ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన జిల్లా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ అధికారులు సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్‌పి అధికారులతో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. రాగల 2448 గలంల్లో బారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తినా త్వరితగతిన పోలీస్ అధికారులు అక్కడకు చేరుకొని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## జాతీయ గౌతమీ నంది పురస్కారానికి ఎంపిక రేపాల శ్రీనివాస్

**ప్రజాపక్షం/మల్లూర్:** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన రేపాల శ్రీనివాస్ జాతీయ గౌతమీ నంది పురస్కారానికి ఎంపికయ్యారు. గత 25 ఏండ్లుగా కీబోర్డు ప్లేయర్ గా కళా రంగానికి చేస్తున్న సేవలను గుర్తించిన శ్రీ గౌతమేశ్వర గోసంరక్షణ సమితి, విశ్వవిఖ్యాత వారు శ్రీనివాస్కు జాతీయ గౌతమి నంది పురస్కారాన్ని ఈ నెల 28న ఆదివారం హైద్రాబాద్ లో ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదగా అందించనున్నారు. శ్రీనివాస్ ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

## గుర్రాన్ని ఢీ కొన్న కారు

### పలువురికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** నర్సాపూర్ మెదక్ ప్రధాన రహదారిపై కారు గుర్రాన్ని ఢీ కొట్టి తదుపరి రెండు కార్లను ఢీకొట్టడంతో పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి సమీపానగల పెద్ద కల్వర్టుపై ఆదివారం రోజున చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే కౌడిపల్లి నుండి గుర్రం నర్సాపూర్ వైపు వెళ్తుండగా హైదరాబాద్ నుంచి మెదక్ వైపు వెళ్తున్న కారు గుర్రాన్ని ఢీ కొట్టి మెదక్ నుండి హైదరాబాద్ వెళుతున్న రెండు కార్లను ఢీకొట్టడంతో హైదరాబాద్ నుండి మెదక్ వైపు వెళ్తున్న కారులో ప్రయాణం చేస్తున్న హసీనా బేగం అబ్దుల్ ఆసిఫ్ ఇర్ఫాన్ సోయాబులకు కాళ్లు విరిగి పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. గుర్రం యజమాని మల్లేశం మరియు గుర్రానికి కాళ్లు ఇరిగాయి తీవ్ర గాయాలైన క్షతగాత్రులను కౌడిపల్లి పోలీసులు నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి 108 సహాయంతో పంపించారు.

## పోచమ్మకు బోనాలు

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవములు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం జిల్లా నాయకులు చంద్రం, కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ఆ పోచమ్మ తల్లి దయవల్ల ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకోవడం జరిగిందని తెలిపారు. చంద్రం దుర్గా గౌడ్, ఓ రమేష్ గౌడ్, చంద్రం వెంకటేశం గౌడ్, చంద్రం, కిషోర్ గౌడ్, పుదరికం గౌడ్, దుర్గయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ చంద్రం, శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గౌడ్, మోతిలాల్ గౌడ్, పెంటా గౌడ్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వంజరి సంఘం నూతన కార్యవర్గం

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట పట్టణ వంజరి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం వేములవాడ రాజరాజేశ్వర స్వామి సన్నిదిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవాత్ రాజేంద్ర ప్రసాద్ అద్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. 2024/26 సంవత్సరానికి అద్యక్షులుగా నవాత్ శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శిగా కాలేరు రంజిత్, కోశాదికారిగా బెండే మనోహర్, ఉపాద్యక్షులుగా నవాత్ ప్రసాద్, నవాత్ నవీన్, సహాయ కార్యదర్శులుగా అముద నరేష్, సాంఘని హరీష్, కార్యవర్గ సభ్యులుగా నవాత్ నాగేశ్వర్, బెండే శ్రీశైలం, సాంగని బస్వరాజ్, జుంగె సత్యం, నవాత్ ప్రభాకర్, కాలేరు హరికిషన్, సరిదే వెంకటేశం, పటేరి రాము, సాంగని సుదాకర్, కాలేరు ప్రసాద్‌రావు, సాంగని నాగరాజులు ఎన్నికయ్యారు. నూతన అద్యక్షులు మాట్లాడుతూ సంఘం పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు.

## మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది. వేలాదిమంది భక్తులు దూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు ఓడి బియ్యం నూతన వస్త్రులు సమర్పించారు. ఆలయ పూజారి శివప్ప, రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఈవో రంగారావు భక్తులకు ఇబ్బందుల తలెత్తకుండా తాగునీటితోపాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేయించారు. ప్రత్యేక కార్యక్రమంలో మాజీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, అమర్ సింగ్, చల్లా మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు తాళ్ల శ్రీకాంత్ రెడ్డి, తాళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, తాళ్ల మాణిక్య రెడ్డి, ప్రభాకర్ చారి, తీగల శంకర్, కిరణ్ గుప్తా, చల్ల కుమార్, మధుసుధన్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ఉన్నారు.

